# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01   సంచిక : 251,   ఎడిటర్: మార్పు సాయి కుమార్   పేజీలు : 08,   వెల రూ. 5రూ/  గురువారం -09 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## వామ్మో తెలంగాణలో అడుగు పెట్టిన హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్...




### గత నెలలోనే 11 కేసులు గుర్తింపు.. ముంబైలో ఆరు నెల పాపకి పాజిటివ్..

హైదరాబాద్ : దేశంలో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. (జనవరి 8) ముంబైలో మరో వైరస్ కేసు నిర్ధారణ అయింది.

## ఇస్రో కొత్త చైర్మన్‌గా నారాయణన్ నియామకం..

# జనవరి 14న భాద్యతలు స్వీకరణ




ఢిల్లీ, జనవరి 8: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కొత్త ఛైర్మన్‌గా వి.నారాయణన్ నియమితులయ్యారు. ఇస్రో ప్రస్తుత ఛైర్మన్ ఎస్ సోమనాథ్ పదవీ కాలం ఈ నెలలో ముగియనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వి.నారాయణన్‌ను కొత్త ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ (జనవరి 8) ప్రకటించింది. జనవరి 14వ తేదీన నారాయణన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇస్రో ఛైర్మన్‌గా ఈ పదవిలో నారాయణన్ రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ప్రస్తుతం ఆయన వలియమలాలోని మిగతా..2లో

## రోడ్డు ప్రమాద బాధితులకు

## రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం... కేంద్రం కొత్త పథకం



మార్చి నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్కీమ్

రోడ్డు ప్రమాదం జరిగిన ఏడు రోజుల వరకు వైద్యం

వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది

# : విశాఖ సభలో ప్రధాని మోదీ

- విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది
- విశాఖలో కూటమి సభ
- ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుందన్న ప్రధాని మోదీ
- ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి
- ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ



విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని...

## సీఎం చంద్రబాబు భద్రతకు కౌంటర్ యాక్షన్ బృందాలు!




అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భద్రతకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఎన్‌ఎస్జీ సెక్యూరిటీతో ముఖ్యమంత్రికి జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నారు. అయితే ఈ బృందాలకు అదనంగా కౌంటర్ యాక్షన్ టీములను ఏర్పాటు చేశారు. / సీఎం చంద్రబాబు భద్రతలో సడన్గా మార్పులు చేయడం చర్చనీయాంశమైంది. మావోయిస్టుల నుంచి ముప్పు ఎదుర్కొంటున్న చంద్రబాబు కుట్టూ ఎప్పుడు సాయుధులైన కమెండోలు విధులు నిర్వహిస్తుంటారు. రాష్ట్ర పోలీసులతోపాటు సీఆర్పీఎఫ్ బృందాలు ముఖ్యమంత్రి భద్రతను పర్యవేక్షిస్తుంటాయి. తాజాగా ముఖ్యమంత్రి సెక్యూరిటీ గ్రూపులో మార్పులు చేశారు. ప్రస్తుతం ఎన్‌ఎస్జీ, ఎస్‌ఎస్జీ, స్థానిక బలగాలు మూడంచెల భద్రత విధులు నిర్వహిస్తుంటాయి. వీటికి అదనంగా ఇప్పుడు ఆరుగురు కమాండోలతో కౌంటర్ యాక్షన్ టీం ఏర్పాటు చేశారు. రాష్ట్ర పోలీసు విభాగమైన ఎస్పీజీ ఆధ్వర్యంలో కౌంటర్ టీంలోని కమాండోలకు శిక్షణ ఇస్తున్నారు. దేశంలో బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎన్‌ఎస్జీ సెక్యూరిటీ ఉన్న కొద్ది మంది నేతల్లో చంద్రబాబు ఒకరు. తిరుపతిలోని మిగతా..2లో

## వాటిలో ఏపీని నెంబర్ 1గా నిలబెడతాం



విశాఖపట్నం, జనవరి 8: ఏపీని గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హబ్‌గా మారుస్తున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖ వీఎంఆర్‌డీఏలో జరిగిన ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో ఏపీని నెంబర్ వన్ స్థానాల్లో నిలబెడతామని చెప్పారు. రాష్ట్రాన్ని డిజిటల్ రెవల్యూషన్ వైపు నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. డ్రోన్ల టెక్నాలజీని సహాయ కార్యక్రమాల్లోనూ వినియోగిస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ది పొందలేదు: బండి సంజయ్



- ఏఐసీసీ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదు... వ్యవస్థీకృత క్రూరత్వమని ఆగ్రహం
- ఏడాది పాలనలో మహిళలపై నేరాలు పెరిగాయన్న సంజయ్

# రాసి పెట్టుకోండి...

# ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

విశాఖలో ప్రధాని మోదీ సభ

రాష్ట్రానికి ఇవాళ చరిత్రలో మిగిలిపోయే రోజన్న సీఎం చంద్రబాబు

ఇలాంటి శుభదినం తన జీవితంలో, రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిదని వెల్లడి



ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు,

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో.. ఆప్‌కు టీఎంసీ మద్దతు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి రగులుతున్నది. అక్కడ అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) మద్దతిచ్చింది. ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతిచ్చిన టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ఎప్పుడూ కూడా ఆప్‌కు మద్దతుగా ఉన్నారని కొనియాడారు. అరవింద్ కేజ్రీవాల్ మేరకు బుధవారం ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. 'ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు టీఎంసీ మద్దతు ప్రకటించింది. మమతా దీదీకి నేను వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా.

## ఇటు పార్టీ.. అటు ప్రభుత్వం.. దక్షిణాది నుంచి బీజేపీలో కీలక నేతగా కిషన్ రెడ్డి



ఉత్తరాది ఊపుతో దక్షిణాన పాగా వేయాలని కేంద్రంలోని అధికార బీజేపీ పావులు కదుపుతోంది. దీనికి సంబంధించి చాలా ఏళ్లుగా పక్కా వ్యూహాలు రచిస్తోంది. దక్షిణాన పార్టీ బలోపేతంపై ఫోకస్‌లో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ కార్యచరణను అమలు చేసే విషయంలో ఆ పార్టీ అధిష్టానం ఇప్పుడు ఓ నేత వైపు చూస్తోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగా ఇప్పటికే ఆ నేతకు ఇటు పార్టీ వ్యవహారాలు, అటు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారు. ఆయనెవరో కాదు కేంద్ర మంత్రి,

## 'అన్నింటా మోసం..

## రైతు భరోసా రూ.15 వేలని చెప్పి రూ.12 వేలు ఇస్తామంటున్నరు'

ధోకాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్

రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని మోసం

రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

రైతు భరోసా పథకం



రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఎన్నికల సమయంలో రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రూ.12 వేలతో చేతులు దులుపుకుంటున్నారని ఫైరయ్యారు. ధోకాలకు కేరాఫ్‌గా కాంగ్రెస్ సర్కార్ మారిపోయిందని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

రైతు భరోసా పథకంపై రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. జనవరి 26 నుంచి పథకం అమలు చేస్తామని శనివారం నాటి కేబినేటి అనంతరం వెల్లడించారు. అయితే ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15 వేలు చొప్పున ఇస్తామని

## మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వం...

## ఇదే మా పంథా: పవన్ కల్యాణ్



అమరావతి : ఒక సదుద్దేశం, ఒక సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది ఒక నిరర్థకమైన నడకగా చరిత్రలో నిలిచి పో తుం దని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్ అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం - 09 - జనవరి - 2025

### ఇస్రో కొత్త ఛైర్మన్‌గా నారాయణన్ నియామకం..

# జనవరి 14న భాధ్యతలు స్వీకరణ

మొదటి పేజి తరువాయి

లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. రాకెట్, స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్షన్‌కు సంబంధించి 4 దశాబ్దాలకుపైగా అనుభవం ఉంది. ఇస్రోకు చెందిన జీఎస్ఎల్‌వీ మార్క్-2, 3 వాహకనౌకల రూపకల్పనలో ఆదిత్య-ఎల్1, చంద్రయాన్-2, చంద్రయాన్-3 ఆపరేషన్‌లలో ఆయన విశేష కృషి చేశారు.

ఎవరీ నారాయణన్?

నారాయణన్ స్వస్థలం తమిళనాడులోని కన్యాకుమారి. ఖరగ్‌పూర్ ఐఐటీలో క్రయోజనిక్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. 2001లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ చేశారు. 1984లోనే ఆయన ఇస్రోలో చేరారు. 2018లో లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. నారాయణన్ APEX స్కేల్ సైంటిస్ట్ మాత్రమేకాకుండా ఇస్రో లో అత్యంత సీనియర్ డైరెక్టర్ కూడా. కాగా ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ 2022 జనవరిలో ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆధ్వర్యంలో చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో రోవర్‌ను ల్యాండ్ చేసిన ప్రపంచంలోనే తొలి దేశంగా భారత్ ఖ్యాతి గడించింది. దీంతో %ఖూ%, మాజీ సోవియట్ యూనియన్, చైనా తర్వాత చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించడానికి ప్రయత్నించిన దేశాల సరసన భారత్ కూడా చేరింది. ఇది దేశాల ఉన్నత క్లబ్‌లో చేరింది.

### రోడ్డు ప్రమాద బాధితులకు

## రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం... కేంద్రం కొత్త పథకం

న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ.1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు. రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) ఈ స్కీమ్‌ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్‌హెచ్‌ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధానించిన ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్‌లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# వామ్మో తెలంగాణలో అడుగు పెట్టిన హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్...

మొదటి పేజి తరువాయి

గత కొన్ని రోజులుగా పోవాయ్‌లోని హీరానందని హాస్పిటల్‌లో ఆరు నెలల పాప చికిత్స తీసుకుంటుంది. అయితే తాజాగా ఆ పాపకు కొత్త ర్యాపిడ్ పీసీఆర్ టెస్ట్ చేయగా హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)బారిన పడినట్లు గుర్తించారు. విపరీతమైన దగ్గు, ఛాతీలో ఇబ్బంది, ఆక్సిజన్ స్థాయిలు 84 శాతానికి పడిపోవడంతో జనవరి 1న పాపను ఆస్పత్రిలో చేర్చారు. ఈ వైరస్‌కు నిర్దిష్ట చికిత్స లేనందున, శిశువుకు ఐసియులో బ్రోంకోడైలేటర్స్‌తో లక్షణాలతో చికిత్స అందించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఐదు రోజుల తర్వాత పాపను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. అయితే ఈ పాపకు సంబంధించి HMPV హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎటువంటి నివేదికను అందుకోలేదని చెప్పారు. అయితే ఎక్కువ మంది ఇన్ఫ్లుఎంజా తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతుండడంతో పర్యవేక్షణను పెంచామని పేర్కొంది.

తెలంగాణలో గత ఏడాదిలో ఈ కేసులు నమోదు

మరోవైపు తెలంగాణలో ఇప్పటికే ఈ హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ అడుగు పెట్టినట్లు మంగళవారం ఓ ప్రైవేట్ లేబొరేటరీ వెల్లడించింది. రాష్ట్రంలో హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు నమోదు కాలేదన్న తెలంగాణ ప్రజారోగ్య శాఖ వాదనలకు భిన్నంగా గత నెలలో 11 మంది హెచ్ఎంపీవీ పాజిటివ్ ఇన్‌ఫెక్షన్‌లను గుర్తించినట్లు ప్రకటించి సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌లోని ప్రైవేట్ లేబొరేటరీ మణి మైక్రోబయోలాజికల్ లాబొరేటరీ వివిధ వైరల్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్న రోగుల 258 శ్వాసకోశ శాంపిల్స్ ను పరీక్షలు నిర్వహించింది. ఈ 205 శాంపిల్స్ లో ఎక్కువగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పాజిటివ్ గా నిర్ధారణ అయింది. 2024 డిసెంబర్ నెలకి సంబందించిన మణి మైక్రోబయాలజీ లాబొరేటరీకి చెందిన రెస్పిరేటరీ వైరల్ న్యూమోనియా ప్యానెల్ డేటా ప్రకారం పదకొండు శాంపిల్స్‌లో HMPV పాజిటివ్‌గా తేలింది. అంతేకాదు ఈ హెచ్ఎంపీవీకి పాజిటివ్‌గా తేలిన కేసులన్నీ కూడా కోలుకున్నాయి. అయితే ఈ HMPV ఏదో కొత్త వైరస్ అని ప్రజలు భయపడవద్దు అని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ చెప్పింది. చాలా కాలంగా భారతదేశంలో HMPV ఉందని స్పష్టం చేసింది. అంతేకాదు 2001 నుంచి ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఉన్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీవాస్తవ ఉద్ఘాటించారు.

# వాటిలో ఏపీని నెంబర్ 1గా నిలబెడతాం

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖకు వస్తున్నారని.. ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్.. భవిష్యత్తు టెక్నాలజీ అభివృద్ధికి వేదిక కానుందన్నారు. టెక్నాలజీ మాత్రమే కాదు విజన్ కూడా ఎంతో ముఖ్యమని... అప్పుడే మనం అనుకునే లక్ష్యాల్ని సాధించగలమని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణాంధ్ర 2047 వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఎన్ఆర్ఐఎఫ్ రాకింగ్‌లో ఏపీ 9వ స్థానంలో ఉందని.. మూడవ స్థానానికి తీసుకువెళ్తామని మంత్రి ధీమాగా చెప్పారు. చిత్తూరు, తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్‌గా తయారుస్తున్నామన్నారు. గోదావరి జిల్లాలో ఆక్వా పరిశ్రమపై ఫోకస్ చేస్తున్నామని.. డ్రోన్ టెక్నాలజీపై దృష్టి పెట్టామన్నారు. విశాఖను ప్రపంచానికి డేటా సిటీగా తయారు చేస్తామని అన్నారు. రూ.500 కోట్ల బడ్జెట్ స్టార్ట్ అప్ పరిశ్రమల కోసం కేటాయించామన్నారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెడుతున్నామన్నారు. విద్యా సంస్థలను పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నాము. యువతలో స్కిల్స్‌ను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. కాగా.. విశాఖలో జనవరి 8, 9 తేదీల్లో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సు జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఐటీ, ఐటీఈఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ అండ్ సస్టెయినబుల్ టెక్నాలజీ, మెడికల్ అండ్ హెల్త్ టెక్నాలజీ, క్రియేటివ్ టెక్నాలజీలపై చర్చలు జరగనున్నాయి. ఈ సదస్సుకు ఏపీ ప్రభుత్వం, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా సహకారం అందిస్తోంది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో.. ఆప్‌కు టీఎంసీ మద్దతు

మొదటి పేజి తరువాయి

ధన్యవాదాలు దీదీ. మా మంచి, చెడు సమయాల్లో మీరు ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇచ్చారు. మమల్ని ఆశీర్వదించారు' అని పేర్కొన్నారు. కాగా, ప్రతిపక్ష కూటమి 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్‌కు ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), శివసేన (యూబీటీ) కూడా మద్దతిచ్చాయి. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసిన ఆప్ ఈసారి ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

### కాంగ్రెస్ పాలనలో మహిళలు

## రూపాయి లబ్ధి పొందలేదు: బండి సంజయ్



హైదరాబాద్ : తెలంగాణ మహిళలు ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏఐసీసీ ఫేక్ న్యూస్ ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని... మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. తెలంగాణలో ఏడాది వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ అబద్ధాల, దోపిడీదారు, విధ్వంసకర పార్టీగా మారిందని ఆరోపించారు.

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది : విశాఖ సభలో ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. "ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

### ఇటు పార్టీ.. అటు ప్రభుత్వం..

## దక్షిణాది నుంచి బీజేపీలో కీలక నేతగా కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డికి అధిష్టానం వద్ద ప్రాధాన్యత రోజురోజుకు పెరిగిపోతుంది. మోడీ, అమిత్ షాలకు కిషన్ రెడ్డి పనితీరుపై అమితమైన నమ్మకముంది. దీంతో ఇటు పార్టీ.. అటు ప్రభుత్వ పరంగా ఆయనకు కీలక పదవులు, బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు మరోసారి బాధ్యతలు అప్పగించిన హైకమాండ్.. రెండోసారి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించింది. అలాగే సార్వత్రిక ఎన్నికలకు తమిళనాడు ఎన్నికల ఇన్ చార్జ్ గా కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జరిగిన జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఇన్ చార్జ్ గా కూడా కిషన్ రెడ్డి వ్యవహరించారు. పార్టీ తనపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయని కిషన్ రెడ్డి.. తొలిసారి జమ్ముకాశ్మీర్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించేలా రాజకీయ చతురతను ప్రదర్శించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ఇక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం టార్గెట్ పెట్టుకుంది. అందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తోంది. కిషన్ రెడ్డికి కేంద్రంలో మంత్రిగా బిజీగా ఉన్నారు. అయినా దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయానికి కీలక వ్యక్తిగా కిషన్ రెడ్డే వ్యవహరిస్తున్నారు.తాజాగా కిషన్ రెడ్డికి సంస్థాగతంగా మరో కీలక బాధ్యతను అప్పగించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల ఎంపికకు ఆయా రాష్ట్రాలకు ఇన్ చార్జులను అధిష్టానం ఎంపిక చేసింది. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎంపికకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఇన్ చార్జిగా నియమించారు. దీంతో సౌత్ పై ఫోకస్ లో భాగంగా తెలంగాణతో పాటు తమిళనాడులో పార్టీ బలోపేతంలో భాగంగా అన్ని తెలిసిన కిషన్ రెడ్డే సరైన వ్యక్తిగా మోడీ, అమిత్ షా భావిస్తున్నారు. కేంద్రమంత్రిగా ఉన్నా పార్టీ వ్యవహారాల్లోనూ కిషన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కేడర్ చర్చించుకుంటోంది.మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్ష ఎంపికలో భాగంగా ఈ సారి దక్షిణ భారతం నుంచి ఎంపిక చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందులో కిషన్ రెడ్డి పేరును కూడా బీజేను కూడా పీ జాతీయాధ్యక్షుడిగి అధిష్ఠానం పరిశీలించిందన్న టాక్ వినిపిస్తోంది. అయితే కిషన్ రెడ్డి సున్నితంగా ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా దక్షిణాదిన బీజేపీకి బలమైన నేతగా.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నిలుస్తున్నారు. సౌత్ అనగానే బీజేపీ అగ్రనేతలంతా కిషన్ రెడ్డి వైపే చూస్తున్నారంటే ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. సంక్రాంతికి స్టార్ట్..

మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల కోసం 2024 అక్టోబర్ 14 నుంచి 20 వరకూ ఏపీ ప్రభుత్వం పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలు నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభలో తీర్మానించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ రకంగానే పూర్తి చేశారు. ఇందులో భాగంగానే గోకులాలను ఏర్పాటు చేశారు. ఈ గోకులాలకు జనవరి 10 నుంచి 12వ తేదీ వరకూ ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు షెల్టర్ల కోసం ఈ గోకులాలను నిర్మించారు. వీటి ప్రారంభోత్సవాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందులో భాగంగా జనవరి పదో తేదీన కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించే కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నారు. ఇతర జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. గోకులాల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని ఏపీ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ ఈ మేరకు జిల్లాల కలెక్టర్లు, డ్వామా స్కీమ్ సంచాలకులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్థాయిలో జరిగే ప్రారంభోత్సవాల్లో సంబంధిత జిల్లాల మంత్రులు పాల్గొంటారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు,మండల స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో మండల స్థాయి ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలు చేస్తారు. ప్రారంభోత్సవం పూర్తైన తర్వాత దీనికి సంబంధించిన ఫోటోలను బ్లూఫ్రాగ్ మొబైల్ యాప్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, డీపీసీలు ప్రారంభోత్సవాల ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# సీఎం చంద్రబాబు భద్రతకు కౌంటర్ యాక్షన్ బృందాలు!

మొదటి పేజి తరువాయి




అలిపిరి వద్ద నక్సల్స్ దాడి తర్వాత చంద్రబాబుకు శత్రు దుర్భేద్యమైన సెక్యూరిటీ కల్పించారు. ఇక గత ఐదేళ్లలో చంద్రబాబుపై దాడులు జరిగిన ప్రతి సమయంలోనూ ఆయన సెక్యూరిటీ బృందాలు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపేవి. దీంతో ఎప్పటికప్పుడు చంద్రబాబు భద్రతను కేంద్రం పెంచుతూ వచ్చింది. గతంలో చంద్రబాబు సెక్యూరిటీలో ఆరుగురు బ్లాక్ క్యాట్ కమాండోలు ఉండేవారు. ఇప్పుడు వీరి సంఖ్య 12కు చేరింది. వీరికి అదనంగా ప్రస్తుతం కౌంటర్ యాక్షన్ టీం ప్రవేశపెట్టారు. చంద్రబాబుపై దాడి చేయడానికి వచ్చిన వారిని, ఆయనకు అపాయం తలపెట్టడానికి వచ్చిన వారిని ఎదుర్కోవడమే కౌంటర్ యాక్షన్ టీంల విధి. ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ బృందాలు విపత్కర సమయంలో చంద్రబాబును సేఫ్ గా చూసుకోడానికి ప్రాధాన్యమిస్తాయి. కానీ, కౌంటర్ యాక్షన్ టీంలు మాత్రం ఎవరైనా అగంతకులు చంద్రబాబు భద్రతను ఛేదించుకుని వస్తే వారిని నిలువరించడానికి ప్రాధాన్యమిస్తాయి. అవసరమైతే అలాంటివారిని తుదముట్టించడానికి కూడా వీరికి పవర్స్ ఇచ్చారు. స్పెషల్ సెక్యూరిటీ గ్రూపునకు చెందిన ఈ కమాండోలు విదేశాలతోపాటు దేశంలో అత్యుత్తమ శిక్షణ కేంద్రాల్లో రాటుదేలారు. వారం రోజుల నుంచి చంద్రబాబు భద్రతా విధ్రతాధుల్లో వీరుపనిచేస్తున్నారు. వీరికి ప్రత్యేక డ్రెస్ కోడ్ అమలు చేస్తున్నారు. నలుపు రంగు చొక్కా, ముదురు గోధుమ రంగు ప్యాంటును ధరిస్తారు. వీరి షర్ట్ ముందు, వెనుక ఎస్ఎస్జీ అనే ఇంగ్లీషు అక్షరాలు ఉంటాయి.

# 'అన్నింటా మోసం.. రైతు భరోసా రూ.15 వేలని చెప్పి రూ.12 వేలు ఇస్తామంటున్నరు'

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని రేవంత్ ప్రకటించారు. ఎన్నికల హామీలో చెప్పిన దానికి భిన్నంగా రైతు భరోసా డబ్బులు తగ్గించి ఇస్తామని రేవంత్ వెల్లడించటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందంటూ ఎక్స్ వేదికగా ఫైరయ్యారు. మోసానికి మారు పేరుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందన్నారు. ధోకాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్ అని మండిపడ్డారు. రైతుద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వమని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'అక్కరకు రాని చుట్టము మ్రొక్కిన వరమీని వేల్పు మోహరమునఁదా నెక్కినఁ బారని గుర్రము గ్రక్కున విడువంగ వలయుఁ గదరా సుమతీ! అక్కరకు రాని ఇందిరమ్మ భరోసా-రైతు భరోసాలో రైతునే మాయం చేసిన కాంగ్రెస్.. మొక్కిన ఒక్క పథకం ఇయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం.. మోసానికి మారు పేరు కాంగ్రెస్.. ధోకాలకు కేరాఫ్ కాంగ్రెస్ సర్కార్. రైతుద్రోహి ముఖ్యమంత్రి రేవంత్.. రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒడ్డెక్కి తెడ్డుచూపిన ఇందిరమ్మ రాజ్యం. అన్నింటా మోసం .. వరంగల్ డిక్లరేషన్ అబద్ధం. రాహుల్ ఓరుగల్లు ప్రకటన ఒక బూటకం. ప్రచారం రూ.15 వేలు- అమలు చేస్తామంటున్నది రూ.12 వేలు. సిగ్గు సిగ్గు.. ఇది సర్కారు కాదు. మోసగాళ్ల బెదిరింపుల మేళా. అబద్దానికి అంగీ లాగు వేస్తే అది కాంగ్రెస్. మోసానికి మేకప్ వేస్తే అది కాంగ్రెస్!' అని ట్విట్టర్ వేదికగా ఫైరయ్యారు.ఇక రేవంత్ ప్రకటనపై బీఆర్ఎస్ పార్టీ పోస్టర్ అటాక్ మొదలు పెట్టింది. 'ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తావ్ రేవంత్.. మీరు 2023 యాసంగి ఎకరానికి రూ.2,500లు, 2024 వానకాలం ఎకరానికి 7,500లు, యాసంగి ఎకరానికి రూ.7,500 మొత్తం రూ.17,500 కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఎకరానికి బాకీ పడ్డారు.' అంటూ పోస్టర్లు అంటిస్తున్నారు.ద

## రాసి పెట్టుకోండి... ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

మొదటి పేజి తరువాయి



ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. "చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి. అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు. ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాళ్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు. జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ. 2014-19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కూడా సుపరిపాలనతో ముందుకు తీసుకెళతాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అటు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మన బ్రాండ్ ఇమేజి పెంచుకుంటున్నాం. దేశానికి ముంబయి ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో, విశాఖ మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. ఇవాళ అరకు కాఫీ వరల్డ్ ఫేమస్ అయిందంటే మన ప్రధాని చూపించిన చొరవే కారణం. మోదీ సర్... మీరే నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. నాడు అమరావతికి మీరు శంకుస్థాపన చేశారు. ఆనాడు ఎక్కడ అమరావతి ఆగిపోయిందే అక్కడ్నుంచే ముందుకు తీసుకెళుతున్నాం. కలను నిజం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ,స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

## .స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.!!.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంమని , ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం



ప్రజభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ జెన్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే



క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.అనంతరము టేలి కాన్ఫరెన్సు ద్వార జిల్లా లోని మండల తహసిల్దార్లకు అటవీ మరియు ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులకు ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్సు లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఎస్సి ఎలక్ట్రిసిటీ లీలావతి,అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో రూ. 7.50 లక్షల విలువ చేసే 30 కేజీల గంజాయి పట్టివేత..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తాండూర్ రైల్వే స్టేషన్ లో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులునిందితుడు ఒరిస్సా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు. కోణార్క్ ఎక్స్ప్రెస్ లో గంజాయిని తీసుకువస్తూ తాండూర్ లో దిగి ఎక్సైజ్ పోలీసులకు గురువారం శిబిరామ్ స్వాన్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు.అతని వద్ద 30 కేజీల గంజాయిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోణార్క్ ఎక్స్ప్రెస్ నుంచి దిగి గంజాయిని మరొక వ్యక్తికి ఇవ్వడానికి ఎదురు చూస్తున్న సమయంలో రైల్వే పోలీసులు కలిసి నిందితున్ని పట్టుకున్నారు.పట్టుకున్న గంజాయి విలువ రూ. 7.50 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.గంజాయిని పట్టుకున్నటువంటి ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ బిబి కమలహాసన్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ భాస్కర్ అభినందించారు.

# గంగ జాతరకు బొందలవాడ శివకృష్ణచౌదరి 25 వేలు విరాళం..



నార్పల, మండల (జనం రిపోర్టర్ ):కేంద్రంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతరకు ఆలయ కమిటీ సభ్యులు మెల్లంపూటి సూర్యప్రకాష్ ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా అమ్మవారి జాతర నిర్వహణకు తెలుగుదేశంపార్టీ నాయకులు, శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి 25 వేల రూపాయలు విరాళమిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, తిరుమల నాయుడు, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు పాపన్న, పెద్దన్న, వెంకటయ్య, గంగాధర, నాగరాజు, మల్లికార్జున, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయం పై దాడి చేసిన వారిని శిక్షించాలి

## ఆత్మకూరు. తహసిల్దార్ కార్యాలయం దగ్గర నూటికి నల్ల గుడ్డలు ధరించి నిరసన



ఆత్మకూరు వనపర్తి (జనం రిపోర్టర్ ):హైదరాబాద్ లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయం పై దాడిని ఖండిస్తూ ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నోటికి నల్ల గుడ్డలతో బుధవారం బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ , మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాల్లాగా ప్రవర్తించి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రోడ్డుపై తిరగలేరని హెచ్చరించారు. మా సహనాన్ని పరీక్షిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికి కూడా లేకుండా చేస్తామని హెచ్చరించారు. బిజెపి పార్టీ కార్యాలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ సేఫ్ చాంద్బాషాకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ బీజేపీ మండలనాయకులు బాలకృష్ణ , సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, సమద్ ,హరికృష్ణ , లక్ష్మీకాంత్ , ఉదయ్ బలారాజు ,నీలా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9న ఇండియా రైతు డిమాండ్ డే ను జయప్రదం చేయండి

## అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)




ఆత్మకూర్ వనపర్తి (జనం రిపోర్టర్ ):జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే .రాజన్న , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, టి యు సి ఐ జిల్లా కోశాధికారి సి రాజు, ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల అనుకూలంగా మద్దతు ధరలు రైతు పెట్టుబడి పై 50% కలిపి నిర్ణయిస్తామని హామీ ఇచ్చి వచ్చిన కూడా ఇట్టే అమలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారు. దీనికి వ్యతిరేకంగా దేశ రైతాంగ ము ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల రైతులు 13 నెలలు గా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తే ఆ సందర్భంగా సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి రైతన్న క్షమాపణ చెప్పి కార్పొరేట్ వ్యవసాయం చట్టాలను వెనక్కి తీసుకొని రైతు సంఘాల డిమాండ్ అయినటువంటి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేస్తామని ఉద్యమ సందర్భంగా రైతులపై అయినటువంటి కేసులను రద్దు చేస్తామని, ఉద్యమ సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకుంటామని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా మళ్లీ దొడ్డిదారిన కార్పొరేట్ చట్టాలను అమలు చేసే రకంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఇలాంటి రైతులు వేట విధానాలను విడనాడి రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారము రైతు భరోసాను 15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు 12000 ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేయడం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ యిలో చేయకుండా హామీలల్లో కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు 15వేల రూపాయల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏ ఐ యు కె ఎస్)జిల్లా నాయకులు బి చింతలన్న, మనివర్ధన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 250 లీటర్ల బెల్లం ఓటరు ధ్వంసం చేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):నాటు సారా తయారుచేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ ఎం శ్రీరామ్ ప్రసాద్ తెలియజేశారు బుధవారం ఆయన మాట్లాడుతూఅసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ,ఒంగోలు ఆదేశాలు మేరకు బాపట్ల వెంకటేశ్వర్లు ఆద్వర్యములో నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతి పరిధి గల అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు ,రేపల్లె దివాకర్ , స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ బుధవారం వారి వారి సిబ్బందితో కలిసి అదవల ప్రాంతానికి దక్షిన దిశగా 2 కిలోమీటర్ల దూరం లో గల మడ అడవులలో దాడులు నిర్వహించగా రెండు ప్రాంతలలో నాటు సారా తయారీ కోసం దాచి ఉంచిన మొత్తం **250** లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ చెప్పారు. అదేవిదంగా నాటు సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన ఒక నాటు సారా బట్టిను ధ్వంసం చేసినట్లు అయన తెలిపారు. నాటు సారాని తాయారు చేసే మరియు అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుంది కనుక నాటు సారా తయారీ గురించి అమ్మకాల గురించి మీకు ఏమైనా కొత్త సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అయన తెలియజేశారు. నాటు సారా తయారీ మరియు అమ్మకాలు చేసే వ్యక్తులను దిండి పంచాయతి పరిధిలో గల అదవల,పరిశవారిపాలెం ,జంపనివారిపాలెం,కేసనివారిపాలెం,యేమినేనివారిపాలెం ప్రాంతాలలో గుర్తించమని వారిపై బైండ్ఓవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతే కాకుండా నిజాంపట్నం మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.గతంలో నాటు సారాని అమ్మినవారిపైన మరియు వారికీ సహకరించిన వారిపై కొన్ని బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసామని ,అదే విదముగా నాటు సారా సేవించడం అనేది అరోగ్యనికి హానికరం కావున ప్రజలు గుర్తుఎరిగి నడుచుకోవాలని నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ గారు సూచించారు.ఈ దాడులలో కానిస్టేబుల్ .శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రావు , .శ్రీనివాసరెడ్డి మరియు స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.. నాటు సారా తయారు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలియజేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని నగరం **9490455599** ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు

# నందిగామ సబ్ డివిజన్ లో 200 కేజీల గంజాయి ని పట్టుకున్న పోలీసులు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ )::నందిగామ సబ్ డివిజన్ పరిధిలో గౌరవరం గ్రామం వద్ద 80 కేజీల గంజాయిని మరియు నందిగామ గ్రామ శివారు అయిన ఇళ్ల ప్లాట్ల మధ్యలో ఒక కారు ఆగి ఉందని సమాచారం రావడంతో తనిఖీ చేయగా దానిలో 120 కేజీల గంజాయిని గుర్తించినట్లు మొత్తం 200 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు డిసిపి మహేశ్వరరాజు తెలిపారు.ఈ గంజాయి రవాణా వైజాగ్ నుంచి విజయవాడ, హైదరాబాదు మీదుగా మహారాష్ట్ర వెళ్తున్నట్లు సమాచారం మేరకు డ్రోన్స్, సీసీ కెమెరాలు, టెక్నాలజీని ఉపయోగించి ఈ కేసులను ఛేదించడం జరిగిందని డిసిపి మహేశ్వరరాజు తెలిపారు. ఏసీపీ కేజీ తిలక్ మాట్లాడుతూ నందిగామ పరిధిలో పట్టుకున్న గంజాయి విలువ పదిహేను లక్షల గాను, చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్న గంజాయి విలువ పది లక్షలు గాను తెలియజేశారు.డ్రోన్ సహాయంతోనే అనుమానం ఉన్న కారును గుర్తించామని, నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితులను అతి త్వరలోనే పట్టుకుంటామని ఏసిపి కేజీ తిలక్ తెలిపారు.ఏసిపి ని , సీఐ లను ,ఎస్ఐ లను మరియు పోలీస్ సిబ్బందిని అభినందించిన విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపీఎస్.

# కోడిపందాలకు అనుమతులు లేవు.



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ): నందిగామ, సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలకు, కాసినో, జూదల వంటి వాటికి ఎక్కడా అనుమతులు ఇవ్వలేదని విజయవాడ రూరల్ డిసిపి మహేశ్వర రాజు తెలిపారు.బుధవారం నాడు నందిగామ సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయం ఆవరణలో గంజాయి కేసుకు సంబంధించిన వివరాలు అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యన్టీఆర్ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందాలకు కాసినో జూదల వంటి వాటిని జరగకుండా నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెనుగంచిప్రోలు లో కాసినో జూదలు ఎర్పాటు చేస్తున్నారనే వదంతులపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయా శాఖల అధికారులను కమిటీ గా ఎర్పాటు చేసి కోడి పందాలను, జూదాలను నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే యన్టీఆర్ జిల్లాలో ఉన్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఇప్పటి వరకు వాహనాల మీద ఉన్న చలానాలను చెల్లించలాని, లేనట్లు అయితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

# బాపట్ల జిల్లా వైయస్సార్సీపి ఉపాధ్యక్షుడిగా ఎంపికైన శ్రీనివాసరావుకు అభినందనలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీలో నిబద్ధతతో పని చేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులను అందజేయడం అభినందనీయమని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చిమట బాలాజీ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 3 వార్డు కౌన్సిలర్ గా సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేస్తున్న చదలవాడ శ్రీనివాసరావు కు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ప్రస్తుతం గడ్డుకాలంలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసేందుకు శ్రీనివాసరావు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని జగన్మోహన్ రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు జిల్లాలో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండాను ఎగురువేసేలా చదలవాడ శ్రీనివాసరావు తనవంతు కృషి చేయాలని వారి అండగా కార్యకర్తలు ఉన్నారని కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధికి సైనికుని వలె పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు బుధవారం వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు శ్రీనివాసరావు ఇంటి వద్దకు వెళ్లి వారినీ దృశ్యాలు పూలమాలలు తో ఘనంగా సత్కరించారు సత్కరించిన వారిలో లియాక భాష షేక్ అబ్దుల్ కుద్దుష్ నీలా నాంచారయ్య బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి తదితరులు అభినందించారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురిజాల కృపా రావు గారి జ్ఞాపకార్థం నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా వివాహాది శుభకార్యం లలో మిగిలిన భోజనాన్ని పంపిణీ చేస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమంలో ప్రతినెల భోజనానికి డొనేషన్ ఇస్తున్న గురిజాల క్రాంతి గారు ఈరోజు వారి నాన్నగారు గురిజాల కృపారావు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా భోజన వసతి కల్పించడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన దాతని చల్లగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వం

## రూ. 7,24,232.లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): నందిగామ, జనవరి 08: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఏపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో .. ఒకేసారి 08 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 07 లక్షల 24 వేల 232 రూపాయల విలువైన చెక్కులను చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు, నందిగామ మండలం మరియు పట్టణంలోని లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే .. మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు.అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు ప్రజల పై మరింత భారం:- కాంగ్రెస్ పార్టీ



పొన్నూరు (జనం రిపోర్టర్ ):విద్యుత్ ఛార్జీల పెంపు ప్రజల పై మరింత భారం పడుతుందని తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు .జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం తెనాలి పట్టణ చెంచుపేట విద్యుత్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ డీఈ చిరంజీవి కీ వినతిపత్రం సమర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబీసీ వైస్ చైర్మన్ గుర్రపు ద్వారకా శ్రీను మాట్లాడుతూ అదనపు చార్జీలు ప్రజలకు చాలా భారంగా ఉందని నాడు ఉన్న వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పు ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తుందని రెండు పార్టీల ప్రజలకు చేసేది ఏమీ లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్రపు ద్వారకా శ్రీను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు, పెనుగొండ శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.వాకిటి శ్రీహరి శాసన సభ్యులు

**ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి.**

**ఆత్మకూరు 100, మక్తల్ 150 పడకల ఆసుపత్రుగా సామర్థ్యం పెంచాలి.**

**అమరచింతలో నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని నెలకొల్పాలి.**

**-మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి వినతి పత్రం అందజేసిన సిపిఐ, ఏఐటీయూసీ నేతలు.**



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):మక్తల్ నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం, మక్తల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఆత్మకూరు ఆస్పత్రి సి హెచ్ సి 100 పడకలకు, మక్తల్ సి హెచ్ సి 150 పడకల సామర్థ్య ఆసుపత్రులుగా పెంపొందించాలని,అమరచింత కేంద్రలో నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని నెలకొల్పాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ లు బుధవారం మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ని బుధవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కెవిజయ రాములు,పి.సురేష్ లు మాట్లాడుతూ:- రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పానికి అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యులు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వివిధ విభాగాల సిబ్బంది వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, చాలీచాలని వేతనాలతో దినదిన గండంగా జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లు ప్రభుత్వ ఆదేశాలు, జీవో 60 ప్రకారం వేతనాలు అందించడం లేదని కార్మికుల వేతనాల్లో కోతలు పెడుతున్నారని అన్నారు. ఆత్మకూర్ మక్తల్ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు దాదాపు 5 నెలలుగా వేతనాలు పెండింగ్ ఉన్నాయని దీనితో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏజెన్సీ కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదని డొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని అన్నారు. ఈ నెలలో మూడు రోజుల అతిపెద్ద సంక్రాంతి పండుగ ఉన్న నేపథ్యంలో కార్మికులు పండగపూట పస్తులు ఉండకుండా తమరు ప్రత్యేక చొరవ తీసుకొని కార్మికులకు వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా సామర్త్యం పెంచి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని, మక్తల్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి 150 పడకల సామర్థ్యానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన నేటికీ 30 పడకల ఆసుపత్రి గానే కొనసాగుతుందని కనక ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే అమరచింత దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు అమరచింతలో పేదలు కష్టజీవులు బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారని కనుక అమరచింత కేంద్రంలో ప్రభుత్వ నూతన ఏరియా ఆసుపత్రిని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరంమక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు వైద్యశాఖ అధికారులకు తగిన ఆదేశాలు చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేస్తామని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పడకుల సామర్థ్యం పెంపు, అమరచింతలో నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మంజూరు అంశాలను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉన్నత వైద్య శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి




రేపల్లె (జనం రిపోర్టర్ ):విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మౌంట్ ఫోర్ట్ విద్యార్థులకు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేక పోతే ప్రమాదాలు దొరికినప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి అన్నారు. నేటి సమాజంలో చిన్న వయసు నుండి కొందరు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని వాటికి అలవాటు పడితే జీవితాలు చిన్న విన్నమవుతాయన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. తమ తల్లిదండ్రులకు కూడా మత్తు పదార్థాల విషయం హెల్మెట్ల విషయం అవగాహన కల్పించేందుకు విద్యార్థులు కృషి చేయాలి అన్నారు. మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నరు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి. ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ తేజ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వరి దాన్యం కొనుగోలు పై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని నియోజకవర్గంలో దాన్యం కొనుగోలు మందగించిందని జెసికి వివరించారు.రిక్రూట్మెంట్ కొనుగోలు ఆగినది అని రైతులు గొడవ చేస్తున్నారని తెలిపారు .వెంటనే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలుప్రారంభించాలన్నారు.పేమెంట్లు వెంటనే పడుతున్నాయనీ ఒకవేళ 5,6 రోజులు ఆగిన రైతులు అర్థం చేసుకుంటారు కొనుగోలు ఆగితేనే సమస్య అన్నారు.ఆఫ్లైన్లో కొనుగోలు చేసిన సరుకు కూడా ఆన్లైన్ చేసి రైతుకి పేమెంట్స్ ఇచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.రైతులు దగ్గర ఉన్న ధాన్యం గణాంకాలలో వివరించి గ్రామాల వారీగా నియోజకవర్గంలో ఇంకా ఎంత అలాట్మెంట్ కావాలని అధికారులను అడిగారు.వ్యవసాయ శాఖ పేమెంట్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పొన్నూరునియోజకవర్గంలో చేబ్రోలు మండలం చివరి సాగు కావున చేబ్రోలు, పొన్నూరు మండలాల్లో ధాన్యం ఎక్కువ నిలిచిపోయిందన్నారు. వెంటనే వెంటనే కొనుగోలు చేసే చర్యలు తీసుకోవలసినదిగా కోరినారు.అధికారుల సూచనలపై జిపిఎస్ విధానం తొలగించడానికి సంప్రదిస్తానని తెలిపారు.జెసి మాట్లాడుతూ రైతులకు పేమెంట్ లో ఎలాంటి ఇబ్బంది ఉండదని గోని సంచులకు ట్రాన్స్ఫర్ చార్జీలు రైతులకు చెల్లిస్తామని రైతులు కంగారు పడవద్దని తెలియజేసినారు .జేసీ తేజ , సివిల్ సప్లయర్ ఎండి జి ఎం హరిగోపాల్ , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ధనుర్మాసాన్ని పురస్కరించుకొని25 వ పాశురం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ఉప్పుడు రోడ్లు వేంచేసి అన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు పా శురం విశిష్టతను తెలిపి వారికి శ్లోకం వివరించారుఒరుత్తి మగనాయ్ పిఱన్దు, ఓరిరవిల్ ఒరుత్తి మగనాయ్ ఒలిత్తు వళర, తరిక్కిలానాగిత్తాన్ తీజ్ఞనినైన్ద కరుత్తై ప్పిళ్ళైత్తు కన్ వయిత్తిల్ నెరుప్పెన్న నిన్ఱ నెడు మాలే! యున్నై ఆరుత్తిత్తు వన్దోమ్బీ పఱై తరుతియాకిల్ తిరుత్తక్క శెల్వముం శేవగముం యామ్పాడి వరుత్తముమ్ తీర్ న్దు మగిళ్ న్దేలో రెమ్బావాయ్.భక్తులకు శ్లోకం యొక్క భావాన్ని తెలిపారు . ఓ కృష్ణా ! పరమ భాగ్యవతియగు శ్రీ దేవకీదేవికి ముద్దుల పట్టిగ అవతరించి, అదే రాత్రి శ్రీ యశోదాదేవికి అల్లారు ముద్దుబిడ్డవై రహస్యముగా శుక్లపక్ష చంద్రునివలె పెరుగుచుండగా. గూఢచారులవలన యీ విషయము నెరిగిన కంసుడు నిన్ను మట్టుబెట్టుటకు అలోచించుచుండగా అతని యత్నములన్నిటిని వ్యర్థముచేసి అతని గర్భమున చిచ్చుపెట్టినట్లు నిల్చిన భక్తవత్సలుడవు! అట్టి నిన్ను భక్తీ పురస్సరముగా ప్రార్థించి నీ సన్నిధికి చేరినాము. మాకు యిష్టార్థమైన 'పఱ' అను వాద్యమును అనుగ్రహింపుము. ఇట్లు మమ్మనుగ్రహించిన శ్రీ లక్ష్మీదేవి యాశపడదగిన సంపదను, దానిని సార్థిక పరచు నీ శౌర్యమును కొనియాడి నీ విశ్లేషములవలన కలిగిన సంకటమును నివారణ చేసికొని మేము సుఖింతుము . నీ విట్లు కృపచేయుటవలన మా యీ అద్వితీయమైన వ్రతము శుభమగు సంపూర్ణమగును.

**అవతారిక :**

మంగళమగుగాక జయమంగళం! మంగళమగు గాక శ్రీ పాదములకు!' అని అండాళ్ తల్లి స్వామి ఆయా . అవతారాలలో ప్రదర్శించిన పరాక్రమ ఆశ్రిత రక్షణా వాత్సల్యలకు ముగ్ధురాలై మంగళాశాసనం పాడింది. తన సఖులైన గోపికలతో వీరు పాడిన మంగళాశాసనమునకు తన్మయులైన స్వామి 'మీకేమి కావలయున 'నినబీ మాకేవైన ప్రతిబంధకములున్న వానినెల్ల నీవే పోగొట్టి. మాలోని, అన్యకామనలేమైనయున్న వాటిని 'నశింపచేసి' మమ్ము అనుగ్రహించుమని గోపికలతో కూడిన అండాళ్ తల్లి యీ (పాశురంలో) అర్థించుచున్నది.

# లారీ డ్రైవర్ ఆకస్మిక మృతి



రేపల్లె (జనం రిపోర్టర్ ): రేపల్లె మండల ము లో పెనుమూడి చెక్ పోస్ట్ సమీపములో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న అడ్డంకి ప్రభుదాసు కృష్ణ మూర్తి వయస్సు 45 సంవత్సరం ,రామ కృష్ణా పురం గ్రామము, కోడూరు మండలము, కృష్ణా జిల్లా అను అతను లారీ నీ రోడ్డు ప్రక్కన ఆపి క్లీన్ చేస్తూ ఒక్కసారిగా ముందుకు పడిపోయినట్లు, అది చుసిన వారు అతనిని రేపల్లె ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా డాక్టర్ చూసి చనిపో యి నట్లు నిర్ధారణ చేసినట్లు, మృతుని అన్న అయిన అడ్డంకి పాండు రంగా రావు ఇచ్చిన రిపోర్ట్ మేరకు రేపల్లె పోలీసు స్టేషన్ సీఐ గారి ఆదేశముల మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు....

## ఆర్ ఎస్ సి ఎల్ సీఈఓ అలోక్ సింగల్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 08. స్థానికులకు ఉద్యోగుల అవకాశం కల్పించాలని,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ వినతి పత్రం లో పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గం ఆర్ ఎఫ్ సి ఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎల్కలపల్లి, లక్ష్మీపురం, వీర్లపల్లి తదితర గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ ఎఫ్ సి ఎల్ సి ఈ ఓ అలోక్ కు వినతి పత్రాన్ని అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.



అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ....ఆర్ఎఫ్సిఎల్ ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు, సంక్షేమానికి సహకరించడంలో ఆర్ఎఫ్సిఎల్ ఎల్లప్పుడూ ముందుడాలన్నారు.ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని, వీటిలో మౌలిక సదుపాయాలు, సరైన పారిశుధ్యం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి లేకపోవడం గమనార్హంంటు పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల అభివృద్ధిఎల్కలపల్లిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం. లక్ష్మీపురం తోపాటు వీర్నపల్లి గ్రామాలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ పునరావాసం, పునరావాసం ప్యాకేజీని అందించాలని కోరారు.స్థానిక ప్రజలకు 80% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్షిప్‌లను అందించాలని, పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాడంతో పాటు యువతకు వృత్తి శిక్షణను అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ఉచిత ప్లాంటేషన్, వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఆర్ఎఫ్సిఎల్ సి ఎస్ ఆర్ నిధులను కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎఫ్ సి ఎల్ ఎచ్ ఆర్ సోమనాద్ ,అధికారులు అజయ్, పోలీస్ అధికారులు ఏసిపి మడత రమేష్ ఎన్టిపిసి ఎస్ ఐ ఉదయ్, మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా , కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# అమ్మతనానికి మచ్చ తెచ్చే కామందులు... రైలు పట్టాలపై పసి బాలుడు...!



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 08. అసలు వీళ్లు మనుష లేనా...? రానురానూ మానవత్వం కూడా మంట గలిసిపోతోంది, కొందరు అమ్మతనానికి మచ్చ తెచ్చి పెడుతున్నారు.కొందరయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ దారుణ ఘటన తెలంగాణలోని పెద్దపల్లిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పెద్దపల్లి లోని కూనారం గేటు సమీపంలో ట్రాక్ మధ్యలో, రెండు నెలల వయస్సు ఉన్న మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్ళి పోయారు. రైల్వే సిబ్బందికి పసికందు ఏడుపు వినిపిం చడంతో.. పోలీసులకు సమాచారం అందించారు. రామగుండం రైల్వే సీఐ సురేష్ గౌడ్ తన సిబ్బంది తో వచ్చి శిశువును ప్రభు త్వ ఆసుపత్రి తీసుకెళ్లి, చికిత్స అందించారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులకు రైల్వే పోలీసులు సమాచారం అందించి, ఈ ఘటనపై దర్యాప్తు చేయిస్తున్నారు. పట్టాలపై శిశువును వదిలి వెళ్లిన వారికి కఠినమైన శిక్షలు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నవ మాసాలు మోసి, జన్మనిచ్చిన తల్లి కూడా తన బిడ్డను వదులుకోవ డాన్నిఎలా ఒప్పుకుందని, ఇంత కర్కషత్వం ఎందు కని, ఆగ్రహం వ్యక్తంచేస్తు న్నారు. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు ఇలాంటి వారి కంటే, జంతువులే సరే అని అనిపిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..అయితే.. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిసర ప్రాంతం లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు, అధికారులు ఆ సమయంలో రైళ్ల రాకపోకలు లేకపోవడంతో చిన్నారి ప్రాణం దక్కిందని పోలీసులు తెలిపారు.

# డ్రైవర్ రాము కి రావలసిన వేతనం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్ చెరువు(జనం రిపోర్టర్ ): నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా లో "మోనో తరిలం కంపెనీ"లో రాము అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల డ్రైవర్ గ రాము డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... "మోనో తరిలం కంపెనీ" లో ఓనర్ హరిలాల్, సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం ఇవ్వకుండా డ్రైవర్ రాము ని ఇబ్బంది పెట్టరు... రావలసిన మొత్తం 60,000/- రూపాయల వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ రాము కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన కంపెనీ దగ్గరికి వెళ్లి ఓనర్ హరిలాల్ తో మాట్లాడి రాము కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన రెండు నెలల వేతనం 60, వేల రూపాయలు.. డ్రైవర్ రాము కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ వి.జె రాము, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ దేశభక్తి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయుక్తం





పొన్నూరు (జనం రిపోర్టర్ ):విద్యార్థులలో దేశభక్తి, పరోపకారం, క్రమశిక్షణ, సోదర భావం పెంపొందించడానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గుంటూరు జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం. ఏడుకొండలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి మామిళ్ళపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 16 మంది బాలురతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ట్రూప్ ఏర్పాటు చేయటంతో పాటు 16 మంది బాలికలతో ఝాన్సీ లక్ష్మీబాయి గైడ్ కంపెనీ యూనిట్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఏర్పడిన యూనిట్స్ ను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బాల యేసు, స్కౌట్స్ పాస్టర్ బికినీర్ కోర్స్ శిక్షణ పొందిన డాక్టర్ సిహెచ్ రమేష్, గైడ్ కెప్టెన్ కే నీలాబాయి, అసిస్టెంట్ డి ఓ సి నరేష్ ,గైడ్ కెప్టెన్ ఉమాదేవి, సరళా దేవి ఝాన్సీ రాణి, కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ ,సిఆర్పి దాస్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్కార్ఫ్, కాఫ్ యూనిఫారంలో అందజేశారు.

# అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్





అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో చేపట్టిన కలాం స్ఫూర్తి బస్సు యాత్ర విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం వెలికి తీయబడుతుందని అమరచింత మున్సిపల్ చైర్పర్సన్



మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. యువ పారిశ్రామికవేత్త ఎడో ద్వాజ కంపెనీ సీఈవో మధులాష్ బాబు నేతృత్వంలో తెలంగాణలోని 33 జిల్లాల్లో ఈ యాత్ర కొనసాగడం అభినందనీయమని ఆమె అన్నారు. బుధవారం ఈ స్ఫూర్తి యాత్ర బస్సు అమరచింతలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు చేరుకోగా మంగమ్మ నాగభూషణం గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బస్సులో ఉన్న సాంకేతిక పరికరాలను విద్యార్థులతో కలిసి ఆమె పరిశీలించారు. 16 సాంకేతిక పరికరాలను అలాగే సూపర్ కంప్యూటర్ ను తిలకించారు. యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు విద్యార్థులతో మాట్లాడుతూ భారత విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆసక్తి ఆవిష్కరణలు ప్రేరేపించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకే ప్రాక్టికల్ లెర్నింగ్ పెంపొందించుకునేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు రోబోటిక్ 3డి ప్రింటింగ్, సూపర్ కంప్యూటర్, న్యూటన్ మూడవ గమన సూత్రం ప్రాక్టికల్ గా విద్యార్థులకు చూపించారు. వీటిని చూసి విద్యార్థులు అనుభూతిని చెందారు. కలాం స్ఫూర్తి యాత్ర కేవలం వర్క్ షాప్ కాకుండా తెలంగాణ యువతను నైపుణ్యాలలో భవిష్యత్తు సమస్యలను పరిష్కరించుకునేందుకు సన్నద్ధం చేయిస్తుందన్నారు. బస్సులో విద్యార్థులకు 16 పరికరాలు అవి పని చేసే తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణవేణి ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు అనురాధ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, ఎడో ద్వాజ కంపెనీ బృందం ప్రతినిధులు, శ్రీజ పోగల, అర్చన నాగపురి, అజయ్ రెడ్డి, దిలీప్ కుమార్, సాయి సుబ్రహ్మణ్యం, రోహిత్ జలగం, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ కలాం పాషా పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో చెత్తతో పేరుకుపోయిన పరిసరాలను బ్లడ్ టాక్టర్, జెసిబి తో చదును చేయించిన కాంగ్రెస్ నాయకులు...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 08. గోదావరిఖని డిగ్రీ కాలేజ్ అభివృద్ధి కోసం శాసనసభ్యులు మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య ,గట్ల రమేష్, కాంపల్లి సతీష్ ,గడ్డం శ్రీనివాస్, తదితరులు డిగ్రీ కాలేజీని సందర్శించి, అక్కడ చెత్తతో పేరుకుపోయిన పరిసరాలను బ్లడ్ టాక్టర్, జెసిబి తో మున్సిపల్ కార్మికులతో పరిశుభ్రం చేపించి, కాలేజీలో విద్యార్థుల సౌకర్యం కోసం కావలసిన ఏర్పాట్లు తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ప్రిన్సిపాల్ తో, లెక్చరర్స్ తో,సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు త్వరలోనే శాసనసభ్యులు సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వారే సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న, శాసనసభ్యులు మక్కన్ సింగ్ కి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను చేయాలి

### సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్



ఆత్మకూర్ వనపర్తి (జనం రిపోర్టర్ ): ఆత్మకూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జనరల్ బాడీని ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మన ప్రధానమంత్రి మోడీ గారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు.ప్రపంచ దేశాలలో ఆకలి సూచికలో 127 దేశాలలో భారత దేశ సంఖ్య 105 స్థానం ఈ విషయాన్ని బట్టే భారతదేశం ఎంత అభివృద్ధి చెందిందో మనం గమనంలో ఉంచుకోవాలి మోడీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్పొరేట్ సంస్థ అధిపతులను కాపాడుతూ పేద ప్రజలను హక్కులను కాలరాస్తూ ఉన్న కార్మిక కర్షక చట్టాలను సవరించి కార్మిక వర్గానికి కర్షక వర్గానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నారు. అంబానీ ఆదానిలాటి పెద్దలకు సబ్సిడీలకు ఇస్తున్నారు. దేశంలో ప్రజలు సుఖశాంతులతో దీవించాలి అంటే పనిచేసే వాళ్లకు పని కల్పించాలి 600 రూపాయలు కూలివ్వాలి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి భూమి లేని వారికి భూమి ఇవ్వాలి ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇల్లు లేని వారికి ఇల్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వాల బాధ్యత ప్రభుత్వాలు వీటిని పెడుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను అమలు చేయకుండా కాలయాపనతో సమయాన్ని వృధా చేస్తుంది ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చతికిల పడ్డ గవర్నమెంట్ ఇంకా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాలేదు గ్యాస్ సబ్సిడీ అందరికీ అందలేదు గృహ జ్యోతి సక్రమంగా అమలు కావడం లేదు పేదల ఇంటి కల నేటికి నెరవేయడం లేదు సర్వేలతో కాలయాపన చేస్తున్నారు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు ఈ ప్రజా సమస్యల సాధనకు ప్రజలు కంకణ బద్దలు కావాల్సిన అవసరం ఉన్నది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ సెక్రటరీ ఎస్ గీతాబాయి గారు సాయ కార్యదర్శి ఎం బాలస్వామి అంజన్న అంజి గాయత్రి రాము తదితరులు పాల్గొన్నారు.

# రబీ రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి







పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని ఉప్పరపాలెం, సీతారాంపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య మినుము, పెసర, జొన్న పంటలలో యాజమాన్య పద్ధతుల గురించి, సస్య రక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.మినుము, పెసర పంటలలో నత్రజని, భాస్వరం , పొటాష్ పోషకాలను పిచికారి రూపంలో అందించినట్లయితే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు.మినుము, పెసర , జొన్న పంటలలో కలుపు మందులు వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడును పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పి. దుర్గమ్మ, ,డి యామిని ,ఎస్ సురేష్ బాబు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జి ఎం కాలనీ లోని గడప గడపకి తిరుగుతూ, ప్రజలని కలుస్తూ, వారి యోగక్షేమాలు తెలుసుకొంటున్న రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్...





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 08. స్థానిక గోదావరిఖని జి ఎం కాలనీ లోని గడప గడపకి తిరుగుతూ,ప్రజలని కలుస్తూ,వారి యోగక్షేమాలు తెలుసుకొని వారి ప్రాంతంలోని వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. వెంటనే రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే వారి డివిజన్లో ఏదైనా ఇబ్బందులు ఉంటే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది.

## పెబ్బేరు, వనపర్తి జిల్లా:ఈనెల 10వ తేదీ శుక్రవారం రాయిన్ పల్లి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున ఆ గ్రామస్తులు చేస్తున్నారు



(జనం రిపోర్టర్ ):పెబ్బేరు మత్స్యకార సొసైటీ నందు పండుగసాయన విగ్రహావిష్కరణ పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది కాబట్టి ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోనెల బాలస్వామి, చింతకాయల కురుమూర్తి చింతకాయల భీముడు, గోనెల సహదేవుడు, గోనెల చిన్న ఎల్లయ్య చింతకాయల మహేష్, సంఘనమోని శ్రీనివాసులు, రాయినపల్లి శ్రీనివాసులు, ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితునికి జీవిత ఖైదు పడే విధంగా పని చేసిన అధికారులకు సన్మానించిన జిల్లా ఎస్పీకె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):ఇటీవల దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 118/2022. 376,506 క్రింద నమోదు అయినా కేసులో నిందితుడు దాసరి గోవింద్ రాములుకి జీవిత ఖైదు పడే విధంగా పని చేసిన 1) అడిషనల్ బిపి : మెరాజ్ ఫిర్దౌస్, 2) ప్రస్తుత దౌల్తాబాద్ ఎస్ హెచ్ ఓ: రవి గౌడ్, 3)భరోసా ఇంచార్జ్ ఎం.శైలజా, 4) సి డి ఓ : .సురేష్ గౌడ్, 5) ఏ డి జె కోర్ట్ లైజన్ ఆఫీసర్:నిరంజన్ గౌడ్,6) బాధితురాలి బ్రీఫింగ్ అధికారి: ఏ. కీర్తి ను జిల్లా ఎస్పీ ఈ రోజు సన్మానించడం జరిగింది. ఇట్టి సంధార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి కలసి పని చేయడం వలనే నేరస్తునికి శిక్ష పడటం జరిగింది. ఈ కేసులో పని చేసిన ప్రతి ఒక్క అధికారికి పెరుపేరున అభినందనలు. ఇక ముందు కూడా అధికారులు ఇదే విధంగా సమన్వయం తో కలసి పని చేయాలని, జిల్లాలో మహిళలు, బాలికల జోలికి వెళితే వధిలిపెట్టే ప్రసక్తే లేదని, అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.

## విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా ఇష్టం వచ్చినట్టు పాఠశాలలను నడుపుతున్న ప్రవేటు విద్యా సంస్థలు, నిద్రపోతున్న జిల్లా విద్యాశాఖ.






గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రూ నగర్ 5 వ లైన్, సీతా నగర్ రైల్వే ట్రాక్ కు సుమారు 100 అడుగుల దూరం లో ఉన్న ఒక ప్రైవేటు పాఠశాల చిన్న తరగతుల విద్యార్థుల ప్రాణాలకు గ్యారంటీ లేదు. పాపం ఆ పాఠశాలకు వచ్చే చిన్న తరగతుల పిల్లలు కు చదువుల కంటే ఆటల మీద ఉత్సాహంతో ఆ స్కూలు నుండి సుమారు 100 అడుగుల దూరంలో ఉన్న ఆ రైల్వే ట్రాక్ గోడ ఎక్కి అటు ఇటు తిరుగుతూ కింద పడిపోతే రైలు నడిచే సమయాలలో వారి ప్రాణాలను ఎవరు కాపాడుతారు? చిన్న చిన్న పిల్లలు ఆ రైల్వే ట్రాక్ గోడ ఎక్కటానికి అనుకూలంగా ఉండటమే కాకుండా అక్కడ ఆ గోడ ఎక్కటానికి మెట్లు కూడా కట్టి ఉండటం గమనార్హం. ఇటీవల కాలంలో కొంతమంది చిన్న పిల్లలు రైలు వస్తున్న సమయం లో ఆ గోడ ఎక్కి ఆడుకుంటూ కింద పడిపోతుంటే అక్కడ నడిచే పాదచారులు గమనించి అక్కడ ఉన్న పిల్లలను భయపెట్టి అక్కడ నుండి పంపినారు. ఆ సమయంలో ఎవరు గమనించకపోతే వారి ప్రాణాలకు దిక్కెవ్వరు. వారి ప్రాణాలకు ఏమైనా జరిగితే ఆ స్కూలు యాజమాన్యం వారు బాధ్యత తీసుకుంటారా లేక అక్కడ ఆ స్కూలుకు పర్మిషన్ ఇచ్చిన విద్యాశాఖ వారు బాధ్యత వహిస్తారా అని ప్రజలు మండిపడుతున్నారు. రైల్వే ట్రాక్ కు మరి అంత దగ్గరలో ప్రైవేటు స్కూలు నడపటానికి ఎవరు పర్మిషన్ ఇచ్చినారు, విద్యార్థుల ప్రాణాల రక్షణ గురించి ఆలోచించకుండా విద్యాశాఖ వారు ఎలా పర్మిషన్ ఇస్తారు. అయినా రైల్వే ట్రాక్ కు సుమారు 100 అడుగుల దూరంలో ప్రైవేటు పాఠశాలలకు ఎలా అనుమతి ఇస్తారు అని ప్రజలు ఆలోచిస్తున్నారు. చిన్నపిల్లల ప్రాణాలను లెక్కచేయకుండా ధనార్జనే ధ్యేయంగా ఇలాంటి ప్రైవేటు పాఠశాలలు కు ఎవరు పర్మిషన్ ఇస్తున్నారు.ఇలాంటి పాఠశాలలు ఉంటే వాటిపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఇదే ఏరియాలో అనగా నెహ్రూ నగర్ ఏడవలైను ఆవుల సత్రం దగ్గర ఒక ప్రైవేటు పాఠశాల వారు పాఠశాలకు వచ్చే విద్యార్థులందరి సైకిళ్లను రోడ్లపై ప్రతి రోజు అక్కడే పార్కింగ్ చేయడంతో ఆ పాఠశాల రోడ్డులో వచ్చి పోయే వాహనాల ట్రాఫిక్ తో వాహనదారులు మరియు పాదచారులు ప్రతి రోజు ఇబ్బంది పడుతుంటే కొంతమంది వాహన దారులు ఆ స్కూల్ యాజమాన్యానికి తెలియ పరచిన ఉపయోగం లేని పక్షం లో ప్రజలు జనం రిపోర్టర్ వారికి తెలియపరచగా వారు ఈ కథనాన్ని ప్రచురించి జిల్లా విద్యాశాఖ వారికి తెలియపరచగా ఇప్పటికి కూడా వారు ఆ సమస్య గురించి పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉండటం గమనార్హం. మరి ఇలాంటి ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడవలసిందే. జిల్లా విద్యా శాఖ వారు ఈ సమస్యలకు పరిష్కారం చూపకపోతే విద్యా శాఖ మంత్రి గారి దృష్టిలో పెట్టి ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సెయింట్ జోసెఫ్ లో టెక్నోవా 2025 వేడుకలు లో భాగంగా సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన -విద్యార్థులు....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 08.పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ టెక్నోవ 2025 అనే పేరుపై, సైన్స్ ఫెయిర్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో చిన్నారులచే తయారు చేయబడ్డ దాదాపుగా 400 సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఎల్లంపల్లి




డ్యాం ను ఉన్నది ఉన్నట్లుగా, గేట్లు, నీటి ప్రవాహం కూడా చూపించారు. సెయింట్ జోసెఫ్ స్కూల్ నుండి దాదాపుగా నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యొక్క చిమ్నీలు పెరిస్కోప్



ద్వారా సులభంగా చూసే విధంగా తయారుచేసారు. సెన్స్ ఫెయిర్ మొత్తానికి ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాకెట్ లాంచర్ కూడా ఇందులో మరో ప్రత్యేక ఆకర్షణ, ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బందరపు యాదగిరి గౌడ్ ,ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో నేటి విద్యార్థులే రేపటి కాబోయే బావి తరానికి శాస్త్రవేత్తలు అని, పిల్లలను చూస్తే తప్పనిసరిగా వాళ్ళు భవిష్యత్తును ఏదో ఒకటి కొత్త గా కనుక్కుంటారని మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్ మాట్లాడుతూ, ఇది 37వ. సైన్స్ ఫెయిర్ అని గర్వంగా చెప్పారు. పాఠశాల హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యా సంస్థల హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ ,ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఆశాలత,దాదాపుగా 400 మంది తల్లిదండ్రులు పాల్గొని ప్రోగ్రాంను విజయవంతం చేశారు.

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో

**ఈరోజు సైబర్ జాగరుక్త దివస్ సందర్భాన,**

**వికారాబాద్ జిల్లా అంతటా (19) పోలీస్ స్టేషన్ల పరిధిల్లో సైబర్ నేరాలపైన ముఖ్యంగా ఈ మధ్యన డిజిటల్ అరెస్ట్ అనే మోసపూరితమైన బెదిరింపు తో అమాయక ప్రజలకు, (టెలికాం) డిపార్ట్మెంట్, సిబిఐ , కస్టమ్స్, నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ల అధికారులమనే పేరుతో ఫోన్లు, వాట్సాప్,టెలిగ్రామ్ కాల్స్ చేసి, అమాయక ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తూ, లక్షల్లో కోట్లల్లో డబ్బుల్ని కాజేస్తున్న నేరగాళ్ల గురించి, నేరాల గురించి, ప్రజలందరిలో అవగాహన కల్పించనైనది..!!**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ, ఇలాంటి సైబర్ నేరగాళ్ల కుతంత్రాలకు జంకొద్దని, నమ్మొద్దని, సైబర్ నేరల పైన అవగాహన పెంచుకోవాలని, ఒకవేళ మోసం జరిగిందని భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ 1930 నంబర్ కు గానీ, ద్వారా పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని ప్రజలందరినీ కోరడమైంది అని తెలిపినారు. ఇట్టి అవగాహన కార్యక్రమలలో జిల్లా లోని విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు, వ్యాపార వర్గాలు, గ్రామీణ రైతాంగం, సామాన్య ప్రజానీకం పాల్గొనడమైనది.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు సరుకులు పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసి రాజమండ్రి లోని అమ్ములాపురానికి చెందిన హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు కొందరు నిరుపేదలకు మరియు వృద్ధాశ్రమాలకు పంపిణీ చేయమని సరుకులు ఇవ్వడం జరిగింది ఈ సరుకులను ఈరోజు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారు కనిగిరి లోని మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు వచ్చి దివ్యాంగ విద్యార్థులను పలకరించు వారికి హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు ఇచ్చిన సరుకులలో ఒక యూనిట్ ని ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది సమితి వారు పిల్లల కోసం వచ్చి వారి వంతు సహాయం చేసినందుకు ప్రిన్సిపాల్ తో పాటు దివ్యాంగ విద్యార్థులందరూ తమ తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ బి నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి టి బ్రహ్మారెడ్డి, శ్రీను, రాధా తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణకు గురైన ధోబిఘాట్ను కాపాడండి రెవిన్యూ సదస్సులో ఫిర్యాదుచేసిన రజకసంఘం నాయకులు

(హనుమంతునిపాడు(జనం రిపోర్టర్ ):హనుమంతుని పాడు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి రోడ్డు



ప్రక్కన సర్వే నెంబర్ 52 ఏలో 8 ఎకరాల 62 సెంట్లలోఉన్న రజక వృత్తిదారుల ఎర్ర వాగు దోబీ ఘాట్ 1997లో ఇచ్చిన దోబీ ఘాట్ఆక్రమణకు గురైన దానిని కాపాడండి అని జిల్లా రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి రాయల మాలకొండయ్య అధికారులను కోరారు . బుధవారం హనుమంతునిపాడు మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సులో గ్రామ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దారు దిలీప్ కుమార్ వినత పత్రంఅందజేయడం జరిగినది. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ధోబిఘాట్ స్థలము రజక వృత్తి దారులకి అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు,రజక వృత్తిదారులు ఆర్నూర్ చెన్నయ్య ,తిరుమలపూడి నాగేశ్వరరావు ,వినుకొండ బాల కృష్ణ, ఆర్నూర్ చందు, ఆర్ నూరి లక్ష్మయ్య, వినుకొండ రమేష్, ఆర్నూర్ కేశవులు, వినుకొండ కేశవరావు, వినుకొండ చిన్నబాబు, ఆర్ నూరి బాల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని దర్శించుకున్న కర్ణాటక మాజీ సీఎం యద్యూరప్ప మనవడు



రంగారెడ్డి జిల్లా(జనం రిపోర్టర్ ): చేవెళ్ల : జనవరి 08: (శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం కర్ణాటక మాజీ సీఎం యద్యూరప్ప మనవడు అమేయ గ్రెగ్ గ్రూప్ అధినేత నిఖిల్ చంద్ర ముళ్ళపూడి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివప్రసాద్ ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సీఎం మనువడిని సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నిఖిల్ చంద్ర మాట్లాడుతూ వెయ్యి ఏండ్ల క్రితం నాటి శివాలయంలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో వై.టీ చౌదరి, సినీ నటి కారుణ్య చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, వైస్ చైర్మన్ శేఖర్, కమిటీ సభ్యుడు హన్మంతు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## న్యాయవాది బేతాళ ప్రకాశరావు పై కేసు ఎత్తివేయాలి. ,





పొన్నూరు (జనం రిపోర్టర్ ):పొన్నూరు పట్టణానికి చెందిన న్యాయవాది బేతాళ ప్రకాష్ రావు పై పోలీసులు పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేసి సీఐ కిరణ్ కుమార్ , ప్రభుత్వ వైద్యుడు ఫిరోజ్ ఖాన్ పై అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో రెండవ రోజు ఆందోళన నిరవధిక దీక్ష చేపట్టారు. న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై పొన్నూరు అర్బన్ ఎస్సై రాజకుమార్, ముగ్గురు సిబ్బంది దారుణంగా హింసించి అవమానించటం పై వారు ఆందోళన చేపట్టారు. పోలీసు వ్యవస్థ కు ప్రజా సమాజంపై లెక్కలేని నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని న్యాయవాది అని చూడకుండా లాఠీలతో హింసించి అవమానించడం దారుణం అన్నారు. దళిత న్యాయవాది బేతాళ ప్రకాశరావుకు న్యాయం జరిగే వరకూ నిరసన ఆందోళన ఉద్యమం ఆగబోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. న్యాయవాది బేతాళ ప్రకాశరావుకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన ఉద్యమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు. నిరవధిక దీక్షలో న్యాయవాదులతో పాటు న్యాయవాద గుమస్తాలు, ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

## మా భూమికి వెళ్ళే దారి మార్గాన్ని కబ్జా చేశారు. పేరుపాలెంలో భూమి యజమాని ఆవేదన

తన భూమికి సంబందించిన దస్తావేజులు చూపుతున్న ఎన్ ఆర్ ఐ పాలా త్రినాద్.



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ): పేరుపాలెం లోని తన భూమికి సంబందించిన దారి మార్గాన్ని స్థానికులు కబ్జా చేశారని వేంద్ర అగ్రహారంకు చెందిన ప్రవాస భారతీయుడు పాలా త్రినాద్ ఆరోపించారు. బుధవారం ఆయన పేరుపాలెంలో ఆయన కొనుగోలు చేసిన భూమిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను 20 సంవత్సరాల క్రితం తన తల్లి పాలా వెంకట లక్ష్మి పేరున పేరుపాలెం సౌత్ మోళ్ళపర్రులో ఆర్ఎస్ నంబరు 405/1బిలో 63 సెంట్లు భూమిని కొనుగోలు చేశామ న్నారు. ఇదే భూమిలోకొబ్బరి మొక్కలు నాటుకుని,తాను ఫామ్ హౌస్ నిర్మించుకుని అప్పుడప్పుడు ఇక్కడకు వస్తున్నామన్నారు. తన భూమిలోకి వచ్చే మార్గం 401/1బి నుండి దారి మార్గం ఉందన్నారు. ఈ మార్గాన్ని సుమారు మూడు మాసాల కిత్రం గ్రామా నికి చెందిన కనకదుర్గమ్మ యువజన సంఘం పేరుతో గ్రామానికి చెందిన ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పెనుబోతు దుర్గారావు, కరణం ధర్మారాజు మరికొంత మంది అక్రమంగా ఫెన్సింగ్ వేసి దారి మార్గాన్ని కబ్జా చేసి తన స్థలంలోకి రాకుండా అడ్డుకుంటున్నార న్నారు. దీంతో తాను సమస్యను స్థానిక తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, పోలీస్లను ఆశ్రయించినా ఫలితం కానరా వడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రవాస భారతీయుడు అయిన తనకు న్యాయం చేయాలని కోరారు.

## చేవెళ్ల మండలం ముడిమ్యాల్ నుండి మేడిపల్లి వరకు రూ. 24 కోట్లతో అభివృద్ధి చేసే రోడ్డు కు శంకుస్థాపన చేసిన లిరాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి ,

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల (జనం రిపోర్టర్ ): చేవెళ్ల నియోజకవర్గంలోని ముడిమాల గ్రామం నుండి మేడిపల్లి వరకు 24 కోట్లతో అభివృద్ధి చేసే రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినమాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...ఈసందర్భంగా జరిగిన సభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.కోమటిరెడ్డి వెంకటరెడ్డి భోళా శంకరుడు, ఏమి అడిగినా కాదనకుండా ఇస్తాడుమా వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 150 కోట్లు మంజూరు చేశారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుపరిచితులు.వికారాబాద్ నియోజకవర్గం నుండి వెళ్ళుతున్న నాలుగు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించి పదివేల కోట్లతో అభివృద్ధి చేయాలని కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో రంగారెడ్డి జిల్లాలో రోడ్ల అభివృద్ధి జరగలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఇప్పుడు కావలసినన్ని నిధులు వస్తున్నాయి.చేవెళ్ల



రాజకీయంగా చైతన్యవంతమైన నియోజకవర్గం.స్వర్గీయ కొండా వెంకట రంగారెడ్డి, ఇంద్రారెడ్డి వంటి రాజకీయ ఉద్దండులు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం ఇది.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి తను ఏ పని ప్రారంభించినా చేవెళ్ల సెంటిమెంట్ గా ఇక్కడి నుండి ప్రారంభించేవారు.నాడు వైయస్ రాజశేఖర రెడ్డి హయంలో నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డు తోనే రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు మొదలయ్యాయి. శంషాబాద్ విమానాశ్రయం నిర్మాణంతో ఈ ప్రాంతంలోని భూములకు మంచి ధరలు వచ్చాయి, రియల్ ఎస్టేట్ కూడా పెరిగింది, ఈ అభివృద్ధి అంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే జరిగింది.గత ప్రభుత్వం పదేళ్ళలో చేసింది ఏమి లేదు, రూపాయి పని చేసి వంద రూపాయల ప్రచారం చేసుకున్నారు, అంతా డొల్లనే, ఇప్పుడు చూస్తే అన్ని అప్పులే.తప్పు చేసి బయటపడితే సిగ్గుపడాల్సింది పోయి దభాయిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ సమర్ధవంతంగా పనిచేస్తున్నది.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు అమలవుతున్నాయి.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో ఒక్క వ్యవసాయ రంగానికే యాభై నాలుగు వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసింది. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విదంగా ఇరవై అయిదు లక్షల మంది రైతులకు ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసింది. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం కూడా కుదరదు అని చెప్పాడు. కాని దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేసి మాటలు కాదు చేతల ముఖ్యమంత్రిని అని నిరూపించుకున్నాడు.ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది ముఖ్యమంత్రి శ్రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుండి రైతులకు రైతు భరోసా అందుతుంది. ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తారు. ఎకరాకు 15 వేలు అని చెప్పి 12వేలు ఇస్తారా అని ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. అయ్యా మీరు చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు మిత్తీలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్ లో సగం పోతుంది. ఆ అప్పే లేకపోతే హామీ ఇచ్చిన దానికంటే ఇంకా ఎక్కువగానే ఇచ్చేది ఈ ప్రభుత్వం. రైతులకు సహాయం చేయాలని మనసులో ఉన్నా బడ్టేట్ ను చూసుకుని జాగ్రత్తగా నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉన్నది. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదుటపడుతుంది. పరిస్థితి మెరుగయ్యాక మళ్ళీ పెంచుతారు.మీ హయంలో కొండలకు, గుట్టలకు, రోడ్లకు, రియల్ ఎస్టేట్ వెంచర్ లకు కూడా రైతు బంధు ఇచ్చి 25వేల 672 కోట్లు దోచి పెట్టారు. మీలా వృధా చేయకూడదు నిజంగా కష్టపడే రైతులకు భరోసా అందచేయాలన్నదే ప్రభుత్వ ద్యేయం.అదేవిదంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12వేల రూపాయల సాయం అందుతుంది. గత ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు, ప్రజా ప్రభుత్వం వచ్చాకే పరీక్షలు నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇచ్చారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మనమందరం అండగా నిలబడాలి.అనంతరం చేవెళ్ళ శాసనసభ్యులు కాలె యాదయ్య ఆధ్వర్యంలో రావులపల్లికి చెందిన మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాలరాజు, దాదాపు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు...



## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):అమర మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నరసింహయ్య ఈసీ రఘు టి ఏ మల్లికార్జున్ యాదయ్య దేవన్న రామాంజనేయులు పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఎండి గౌస్ ఉమా శ్యామ్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనగాని జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలకు శ్రీ సత్య సాయి స్కూల్ ప్రాంగణం ముస్తాబవుతుంది. ఈ నెల 10వ తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని శ్రీ భగవాన్ సత్య సాయి హై స్కూల్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంత్రి సోదరులు అనగాని శివ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళిధరరావు టీడీపి నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మంత్రి అనగాని జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణానికి వచ్చే సహచర మంత్రులు, విఐపిలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు వేరువేరుగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకుని వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నమన్నారు. నియోజకవర్గం నుండి కాక రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అనగాని అభిమానులు పెద్ద సంఖ్యలో మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక శ్రద్ధతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అనగాని జన్మదిన వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరుకి విందు భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. జన్మదిన వేడుకలకు వచ్చే ప్రజలు పోలీసు వారికి సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అనగాని జన్మదిన వేడుకలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## పట్టాలు ఇచ్చారు పొజిషన్ మరిచారు ఇంటిస్థలం పొజిషన్ చూపించాలని లబ్ధిదారులు వేడుకోలు



(హనుమంతునిపాడు(జనం రిపోర్టర్ ):పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు పొజిషన్ చూపించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల కేంద్రంలో బుధవారం జరిగిన రెవిన్యూ సదస్సులో తాసిల్దార్ దిలీప్ కుమార్ కు స్థానిక పేదలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2018 డిసెంబర్లో మండల కేంద్రంలోని పేదలకు 47 మందికి ప్రతి వ్యక్తికి రెండున్నర సెంట్లు చొప్పున మండల కేంద్రం సర్వేనెంబర్ 57/2 పేదలకు ఇళ్ల స్థలాలు సంఘం పోరాడి సాధించింది అని తెలిపారు. అయితే పట్టాలు చేతిలో పెట్టి నేటికీ పొజిషన్ చూయించలేదని వెంటనే పేదలకు ఇచ్చిన స్థలాలకు పొజిషన్ చేయించాలని వీరు డిమాండ్ చేశారు.1985లో నాటి ప్రభుత్వం రైతుల దగ్గర కనిగిరి రిజిస్టర్ కార్యాలయం బుక్కు నెంబర్ ఒకటి నందు రిజిస్టర్ చేయించుకుని ప్రజా అవసరాల నిమిత్తం పేదల ఇళ్ల స్థలాల కొరకు ఆ స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ స్థలములు కొంత భాగం పోలీస్ స్టేషన్ నిర్మించగా మిగిలినటువంటి ఖాళీగా ఉన్నటువంటి స్థలంలో పేదలకు పట్టాలు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. పేదల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని తక్షణమే ఇంటి స్థలాలకు పొజిషన్ చూపించడంతోపాటు పేదలకు పక్కా గృహాలు కూడా మంజూరు చేయాలని వీరు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగులూరు సుబ్బులు, బుజ్జమ్మ గురునాథం రాములు తోపాటు స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు

## బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు.



మొగల్తూరు, (జనం రిపోర్టర్ ): ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 48 రోజులకు గానూ రూ.8లక్షల 81వేల 748లు ఆదాయం లభించినట్టు ఆలయ ఈవో ఎం. అరుణ్ కుమార్ తెలిపారు. ఈ లెక్కింపు కార్య క్రమంలో దేవాదాయశాఖ ఈవోలు ఆర్. వి.వి రామచంద్ర కుమార్, బి. శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ కడలి మాణిక్యాలరావు, గ్రామ పెద్దలు, ట్రస్ట బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో 328 డిప్స్ 90 ఒరిజినల్ ఛాయిస్ కర్ణాటక మద్యం పట్టివేత



మడకశిర (జనం రిపోర్టర్ ): డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అనంతపురం పి నాగమద్దయ్య ఆదేశాల మేరకు బుధవారం ఉదయం మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మడకశిర టౌన్ నందు వాల్మీకి సర్కిల్ వద్ద ఎక్సైజ్ సిఐ .టి.ప్రసాద రావు, ఎస్సై ఎం.శంకర్ మరియు సిబ్బందితో పాటు కలిసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా మారుతి ఓమ్ని కారులో కర్ణాటక ప్రాంతం చెందిన మద్యం 328 డిప్స్ 90 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు మద్య మరియు ఇద్దరు ముద్దాయిలు ఎస్సీ కాలనీ చెందిన నంజప్ప,మారుతి ని పట్టుకొని వారి వద్ద ఉన్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి మడకశిర కోర్టులో హాజరుపరిచి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు సిఐ టి ప్రసాదరావు తెలిపారు.

## జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మాజి కార్పొరేటర్ యం సప్పన్నదేవ్ ముదిరాజ్



(జనం రిపోర్టర్ ):మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు పాల్గొని శాల్వాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈకార్యక్రమంలో అలాగే సప్పన్ దేవ్ మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు మీరు నా జన్మదిన సందర్భంగా వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు వివిధ గ్రామాల నుండి వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాను నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ,బోయ బిక్షపతి ముదిరాజ్,కడారి ప్రదీప్ ముదిరాజ్,పెండలి బాబు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## దాడి కేసులో ఇరువురు అరెస్ట్

మొగల్తూరు,(జనం రిపోర్టర్ ):పాత గొడవలు పురస్కరించుకుని బీరు సీసాలతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో ఇరువురు ముద్దాయి లను బుధవారం అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వై.నాగలక్ష్మీ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కెపిపాలెం సౌత్ గ్రామానికి చెందిన కొల్లు రాజేష్ ను అదే గ్రామానికి చెందిన మైలాబత్తుల కమల్ కుమార్, పుప్పాల సాగర్ లు ఈనెల 4వ తేదిన కాళీ బీరు సీసాలతో దాడి చేశారన్నారు. ఈ దాడిలో గాయపడ్డ కొల్లు రాజేష్ నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ నాగలక్ష్మీ తెలిపారు.

## అర్బన్ పోలీసులు స్పందించండి..





పొన్నూరు (జనం రిపోర్టర్ )::గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ఎస్ పి పి రోడ్డులో వేళ్ళ పాళ్ళ లేకుండా భారీ వాహనాలు ఈ రహదారిలో ప్రయాణించటం వలన ప్రతిరోజు భారీగా ట్రాఫిక్ స్తంభించిపోతుంది. రాష్ట్ర ప్రసిద్ధి చెందిన అపరాల వ్యాపార దుకాణాలు ఎస్ పి పి రోడ్డులో ఉండటం వలన ప్రతిరోజు భారీ వాహనాలు సమయపాలన పాటించకుండా లోడింగ్ అన్లోడింగ్ చేసే క్రమంలో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో వాహనదారులు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పోలీసులు సమయపాలన పాటించాలని హుకుం జారీ చేశారు. కొంతకాలం వ్యాపారులు మిన్న కుండి పోయి మళ్లీ యధారాజ అన్నట్లుగా రాకపోకలు ప్రారంభించారు. భారీ వాహనాలు గంటల తరబడి రోడ్డుకు అడ్డంగా ఉండటం వలన ట్రాఫిక్ స్తంభించిపోయి గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పోలీస్ శాఖ వారు భారీ వాహనాలను ఈ రహదారిలో సమయపాలన పాటించే విధంగా కట్టడి చేయాలని కోరుతున్నారు.

## వైఎస్ఆర్సిపి పోలింగ్ బూత్ జిల్లా అధ్యక్షులుగా నడివీధి సుధాకర్



నందలూరు,(జనం రిపోర్టర్ ):అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం అరవపల్లికి చెందిన నడివీధి సుధాకర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటీ అమర్ నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మరియు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ ఆకేపాటి అనిల్ రెడ్డి సహకారంతో నన్ను నియమించినట్లు తెలిపారు.నా ఈ నియామకానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి,రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి పూర్వ వైభవానికి శక్తి వంచన లేకుండా జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.

## వైఎస్ఆర్సిపి లీగల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా నాయన పల్లి అనుదీప్ జయసింహ



అన్నమయ్య జిల్లా(జనం రిపోర్టర్ ): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ విభాగం జిల్లా అధ్యక్షునిగా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె కి చెందిన నాయనపల్లి అనుదీప్ జయసింహ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నాడు అనుదీప్ మాట్లాడుతూ రాజంపేట శాసనసభ్యులు అమర్ నాథ్ రెడ్డి మరియు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి మరియు రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ ఆకేపాటి అనిల్ రెడ్డి సహకారంతో నన్ను నియమించినట్లు తెలిపారు.నా ఈ నియామకానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### బడ్జెట్ స్కూల్స్ కి బరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల ట్రస్మా కు అండగా ఉండటం నా బాధ్యత ట్రాస్మా రాష్ట్ర కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు




కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపి జే ఏం ఏ వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు లు ముఖ్య అతిథులుగా




హాజరయ్యారు..ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో ట్రస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి రమణారావు, కోశాధికారిగా ఎస్. జయసింహా గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసానిచ్చారు. ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మా కు వెన్ను దన్నుగా ఉండటం నా భాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేష కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాపోలు విష్ణువర్ధన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటయ్య రాష్ట్ర సలహాదారులు, అల్లాజి సుధీర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి రమణ రావు రాష్ట్ర సలహాదారులు, రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సురభి రవీందర్ రాష్ట్ర సలహాదారులు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనజ అశోక్, రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాలరాజు, పి కిషన్ రావు స్టేట్ అసోసియేషన్ సలహాదారులు, కమతం ప్రకాష్ బాబు రాష్ట్ర సలహాదారు, అజయ్ రాష్ట్ర సలహాదారులు, , మోహన్ రాష్ట్ర సలహాదారులు, ఆదిలాబాద్ జిల్లా పవన్, బద్దం పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సలహాదారులు నల్ల భాస్కర్ రెడ్డి రాష్ట్ర సలహాదారులు, ఖమ్మం ట్రస్మ అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జే నాగరాజు, నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, నిర్మల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి , రాష్ట్ర సలహాదారులు లింగ గౌడ్, సంగారెడ్డి అధ్యక్షులు వెంకటేష్, హైదరాబాద్ అధ్యక్షులు వీరేంద్రబాబు, మహబూబ్నగర్ జనరల్ సెక్రెటరీ ఆయుబ్, జనగాం జాన్ బన్నీ, రాష్ట్ర సలహాదారులు బీచుపల్లి,షాద్నగర్ జోసెఫ్, నాగర్ కర్నూల్ సీఎం రెడ్డి అచ్చంపేట మహేష్, కె శ్రీనివాసచారి కుత్బుల్లాపూర్ అధ్యక్షులు, జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి,కే నర్సిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం పరిగి అభివృద్ధికి శిలాఫలకాలు శంకుస్థాపనల ఆర్భాటాలే కాకుండా సకాలంలో పనులు పూర్తి చేస్తే బాగుంటుంది..!!

**చేవెళ్లలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరమై ఉత్తర తెలంగాణకు కొంతవరకు నీళ్లు ఇచ్చినా పూర్వ రంగారెడ్డి జిల్లాకు, పరిగికి మాత్రం నీళ్ళు ఇవ్వడానికి ఇప్పటివరకు ఎటువంటి పనులను ప్రారంభించలేదు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):2015లో అప్పటి ముఖ్యమంత్రివర్యులు కె చంద్రశేఖర రావు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పాలమూరులో ప్రారంభించినా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్, ఇతర కాలువల పనులు పరిగి నియోజకవర్గంలో ఇప్పటికీ ప్రారంభం కాలేదుపరిగిలో 2015లో అప్పటి మంత్రివర్యులు ప్రస్తుత శాసన మండలి విప్ మహేందర్ రెడ్డి శంకుస్థాపన చేసిన రైతుబజార్ పనులు ఇప్పటికీ ప్రారంభించలేదు.2015లో అప్పటి మరియు ప్రస్తుత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసిన ఆరు నెలలలో పూర్తి కావాల్సిన రాఘవపూర్-నంచర్ల రహదారి పనులు పూర్తి కావడానికి సుమారుగా 8 సంవత్సరాలు పట్టడం పాలకుల అలసత్వానికి నిదర్శనం2018లో అప్పటి మంత్రివర్యులు హరీష్ రావు శంకుస్థాపన చేసిన లక్నాపూర్ ప్రాజెక్టు సుందరీకరణ పూడికతీత పనులు ఇప్పటికీ సంపూర్ణంగా పూర్తి కాలేదుపరిగిలో 2022లో అప్పటి మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసిన మోడల్ రైతు వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయిపరిగి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, బీసీ, మైనారిటీ గురుకులాల భవనాలు, ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు ఇప్పటికీ శంకుస్థాపనకు కూడా నోచుకోలేదుసుమారుగా 20 లక్షల ఎకరాలకు పైగా నీరు అందుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ఏదుల నుండి నీళ్లు తీసుకెళ్ల డానికి మంత్రివర్గం ఆమోదం తెలపడం నిధులు కేటాయించడం పూర్వ రంగారెడ్డి జిల్లాలో కృష్ణా నది నుండి ఇప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వనప్పటికీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పరిగి నియోజకవర్గంలో లక్ష్మీదేవి పల్లి దగ్గర ఇప్పటికీ ప్రారంభించక పోవడం ప్రభుత్వ పెద్దలకు పూర్వ రంగారెడ్డి జిల్లా పై ఉన్న వివక్షత స్పష్టంగా కనబడుతుంది.పార్టీ ఏదైనా అభివృద్ధి విషయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా ప్రతినిధులను చూసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు సిగ్గు తెచ్చుకోవాలిఏ పార్టీ ప్రభుత్వం అయినా ప్రజల పన్నులతో చేస్తున్న అభివృద్ధి పనులలో అలసత్వం, ప్రజాధనం దుర్వినియోగం, నిధుల కేటాయింపులో కొన్ని ప్రాంతాలపై వివక్ష చూపడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు.పరిగి అభివృద్ధిలో వెనుకబాటుకు కారణం ప్రజా ప్రతినిధుల నాయకత్వ లోపమా లేక అధికారుల అలసత్వమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా లేక ప్రజలు ప్రశ్నించకపోవడమా, కారణం ఏదైనా పరిగి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం బాధాకరం అని అన్నారు.

## ఏబీవీపీ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ - ఏబీవీపీ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకొని 8,9,10 తరగతుల విద్యార్థి విద్యార్థినిలతో స్వామి వివేకనంద జీవిత చరిత్ర పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనాతిని వరుణ్ మాట్లాడుతూ....క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు.విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. అదేవిధంగా దేశం, సమాజం పట్ల ఆలోచించాలని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలన్నారు.దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు.దేశం కోసం పని చేస్తున్నటువంటి విద్యార్థి సంస్థగా దేశం కోసం, దేశ సంస్కృతి సంప్రదాయాల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేసినటువంటి,అనేక మంది జాతీయ నాయకుల స్ఫూర్తిని విద్యార్థులలో నింపడం కోసం ఏబీవీపీ నిరంతరం వివిధ రకాలైన నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.”ఖేలో భారత్ - 2025 పేరున పాఠశాల, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, క్రీడ, సంస్కృతి ప్రోత్సహించే పోటీలను నిర్వహించబడునని కావున విద్యార్థులు, కళాశాల యాజమాన్యలు సహకరించి ఖేలో భారత్ - 2025 విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎబివిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.. నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ ,జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగాంటి రాజు, టౌన్ ఎస్ ఎఫ్ డి ఇన్చార్జి మునిగంటీ వెంకటేష్ , టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను, టౌన్ జాయింట్ సెక్రెటరీ జాప కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిల అరెస్టు




రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె రూరల్ సర్కిల్ సిఐ గారైన ఆర్ సురేష్ బాబు కి మరియు నగరం ఎస్ఐ గారైన భార్గవ్ కి రాబడిన సమాచారం మేరకు నగరం మండలం చిన్నమట్లపూడి ఈ గ్రామంలో జరిగిన హత్య కేసు కు సంబంధించి ముద్దాయి అయిన భాస్కరుని వెంకట సాంబశివరావు ఏ సాంబయ్య ఏ పొన్నూరు సాంబయ్య తండ్రి సుబ్బారావు వైశ్య చిన్నమట్లపూడి గ్రామం అను వ్యక్తిని చిన్నమట్ల పూడి గ్రామం నందు తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి హత్య చేయుటకు ఉపయోగించిన ఆయుధాన్ని సీజ్ చేసుకొని రిమాండ్ నిమిత్తం రేపల్లె కోర్టుకు పంపించడంగా గౌరవ కోర్టు వారు అతనికి 14 రోజులు జుడిషల్ రిమాండ్ విధించడమైనది...

## ప్రజలు ఎవ్వరు కూడ సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు జంకొద్దు. -జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఈరోజు సైబర్ జాగృక్త ( అవేర్నెస్ ) దివస్ సందర్భాన, వికారాబాద్ జిల్లా అంతటా (19) పోలీస్ స్టేషన్ల పరిధిల్లో సైబర్ నేరాలపైన ముఖ్యంగా ఈ మధ్యన డిజిటల్ అరెస్ట్ అనే మోసపూరితమైన బెదిరింపు తో అమాయక ప్రజలకు, (టెలికాం) డిపార్ట్మెంట్, సిబిఐ , కస్టమ్స్, నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ల అధికారులమనే పేరుతో ఫోన్లు, వాట్సాప్,టెలిగ్రామ్ కాల్స్ చేసి, అమాయక ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తూ, లక్షల్లో కోట్లల్లో డబ్బుల్ని కాజేస్తున్న నేరగాళ్ల గురించి, నేరాల గురించి, ప్రజలందరిలో




అవగాహన కల్పించనైనది.ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ ఎట్టి పరిస్థితుల్లోనూ, ఇలాంటి సైబర్ నేరగాళ్ల కుతంత్రాలకు జంకొద్దని, నమ్మొద్దని, సైబర్ నేరల పైన అవగాహన పెంచుకోవాలని, ఒకవేళ మోసం జరిగిందని భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నంబర్ కు గానీ, ద్వారా పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని ప్రజలందరినీ కోరడమైంది అని తెలిపినారు.ఇట్టి అవగాహన కార్యక్రమలలో జిల్లా లోని విద్యార్థులు, మహిళలు, యువతీ యువకులు, వ్యాపార వర్గాలు, గ్రామీణ రైతాంగం, సామాన్య ప్రజానీకం పాల్గొనడమైనది.

